

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 12 జులై 2025 పేజీలు 8


## బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన మంత్రులు..



**వెల్దండ మేజర్ న్యూస్ :** వెల్దండ మండల కేంద్రంలో 40 కోట్లతో. వెల్దండ నుండి. సిరిసనగండ్ల రెండు లైన్ల .బీటీ రోడ్డు పనులకు. శుక్రవారం. రాష్ట్ర మంత్రులు. కోమటిరెడ్డి. వెంకట్ రెడ్డి. దామోదర్. రాజనర్సింహ. జూపల్లి కృష్ణారావువు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. నాగర్ కర్నూలు. ఎమ్మెల్యే డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి. జిల్లా కలెక్టర్. లు ప్రారంభించారు అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు. డబ్బు వాయిద్యాలతో. బాణాసంచాలు పేలుస్తూ. గజమాలతో మంత్రులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో. జిల్లా కలెక్టర్ బాదావత్. సంతోష్. జిల్లా ఎస్పీ.గై క్వాడ్ వైభవ్ .టిపిసిసి అధికార ప్రతినిధి. బాలాజీ సింగ్. కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి. సంజీవ్ యాదవ్. మోతిలాల్ నాయక్. పర్వత్ రెడ్డి. వెంకటయ్య గౌడ్. భరత్ గౌడ్. రషీద్.

## దేవరకద్ర మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి శుక్రవారం దేవరకద్ర మండల. కేంద్రంతో పాటు మండల మండల అధికారులతో కలిసి విస్తృతంగా. పర్యటించరు. మొదటగా. ప్రభుత్వ పాఠశాల,పి హెచ్.సి.,కె.జి.బి.వి ని,ఇందిరమ్మ ఇంటిని తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు, గర్భిణీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. దేవరకద్ర పి.హెచ్.సి. ఆసుపత్రి లో ఓ .పి.రిజిస్టర్ పరిశీలించారు. ఈరోజు ఇప్పటివరకు 60 మంది ఓ.పి .నమోదు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. ప్రతి నెల పి.హెచ్.సి లో నిర్వహించే ప్రసవాల గురించి అడిగార.ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉన్నాయా అని అడిగారు. .మందుల కొరత లేదని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి. దేవరకద్ర మున్సిపాలిటీ 5, 11 వార్డులలో కలెక్టర్ "డ్రైడే" కార్యక్రమంలో పాల్గొన్నారు .కలెక్టర్ వార్డులలో నివాసం ఉన్న ప్రజలకు డ్రై డే పాటించాలని ప్రతి.ఒక్కరు తమ ఇంటిని,ఆవరణ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దోమల ద్వారా వ్యాధులు నివారించవచ్చని అన్నారు.ఇంటి పరిసరాల్లో చెత్త వేయ వద్దని, నీరు నిల్వ లేకుండా చూడాలన సూచించారు.దేవరకద్ర మండలం మినుగోనిపల్లి శివార్లో ప్రభుత్వ స్థలం పరిశీలించారు .అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనం.పరిశీలించారు.పాఠశాల తరగతి గది,సౌకర్యాలు పరిశీలించారు పాఠశాల లో క్లాస్ రూం ఒకటే ఉందని వివరించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాం, పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందిస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్న. సౌకర్యాలు పై తల్లిదండ్రులకు వివరించి విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.దేవరకద్ర మండలం వినుగొనిపల్లి లో జిల్లాలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అయిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారు విజయతో మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మించారు అని కలెక్టర్ అడిగారు.466 చదరపు అడుగులలో నిర్మించినట్లు లబ్దిదారురాలు కలెక్టర్ కు తెలిపారు. కె.జి.బి. వి .తనిఖీ దేవరకద్ర మండలంలో కె.జి.బి. వి తనిఖీ చేశారు ఎనిమిదవ తరగతి గది కి వెళ్లి విద్యార్థినులతో బోధన పాఠశాలలో మౌలిక వసతులు, అందిస్తున్న విద్య, మధ్యాహ్న భోజనం పై మాట్లాడారు. స్టోర్ రూమ్, వంట గదిని, మధ్యాహ్న భోజనం ఆహారం ను పరిశీలించింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందించాలి అని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మండల అధికారులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఇందిరమ్మ రాజ్యంలోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు.
- కాంగ్రెస్ పార్టీ త్యాగాలు చరిత్ర ఉన్న పార్టీ.
- 58 కోట్ల 20 లక్షలతో ఆసుపత్రులకు శంకుస్థాపన.
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ.
- ప్రతి పల్లెకు బీటీ రోడ్లు ఏర్పాటు చేస్తాం.
- ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే ధ్యేయం.
- 189 కోట్లతో రహదారులకు శంకుస్థాపన.
- రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.
- కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష.
- యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదు.
- ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.
- ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యం.
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో 250 కోట్లతో రహదారులు, ఆస్పత్రుల నిర్మాణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, రాజేష్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా కల్వకుర్తి ప్రాంతానికి వస్తున్న రాష్ట్ర మంత్రులకు భాజా భజంత్రీలు, గజమాలతో స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు, గొంగడిని బహుకరించారు, అనంతరం కల్వకుర్తి పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ వద్ద 45 కోట్ల 50 లక్షలతో వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు, అంతకుముందు కుర్మ చౌరస్తాలో 65 కోట్ల తో తలకొండపల్లి రెండు లైన్ల బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు, అదేవిధంగా కొట్ర నుండి కల్వకుర్తి వరకు 45 కోట్లతో ఫోర్ లైన్ల బిటి రోడ్డుకు మంత్రులు శంకుస్థాపన



చేశారు, అనంతరం పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన సభలో మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణానికి 100 పడకల ఆసుపత్రి తో పాటు 50 పడకల ఆసుపత్రి ఉంటుందన్నారు, 45 కోట్ల 50 లక్షలతో కల్వకుర్తిలో నూతనంగా ఆసుపత్రికి శంకుస్థాపన చేసినట్లు మంత్రి వివరించారు, అదేవిధంగా మాడుగులలో 12 కోట్ల 70 లక్షలతో 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు, వైద్య, విద్యపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని మంత్రి పేర్కొన్నారు, ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు, అర్హులైన ప్రతి పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తూ పేదలకు అండగా ప్రభుత్వం ఉందన్నారు, జై భీమ్, జై బాపు, జై సంవిదాన్, కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా ప్రారంభించిందన్నారు, ప్రతి ఒక్కరికి ప్రశ్నించే తత్వం వస్తుందన్నారు, మహిళా సాధికారితే ప్రభుత్వ లక్ష్యమన్నారు, మహిళలు చైతన్యవంతులైనప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు, స్వయం ఉపాధితో మహిళలు ఎదగాలని మంత్రి రాజనర్సింహ సూచించారు, అందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తూ మహిళా సంఘాలకు రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు, కాంగ్రెస్ త్యాగాలు, చరిత్ర ఉన్న పార్టీ అని ఉద్బాటించారు, అబద్ధాలు చెప్పి మోసం చేసే పార్టీ కాదన్నారు, జవాబుదారితనం, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు, తలకొండపల్లి, కడ్తాల్ మండలంలో సిహెచ్‌ఓ సెంటర్లను ఎమ్మెల్యే అడగగా త్వరలోనే శంకుస్థాపన చేసుకుందామని మంత్రి హామీ ఇచ్చారు, ఈ ప్రాంత అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు, అనంతరం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజవర్గంలో 200 కోట్లతో రహదారులకు శంకుస్థాపన చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు, ప్రతి పల్లెకు బీటి రోడ్లు వేయించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందిస్తామని మంత్రి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్నామని మంత్రి పేర్కొన్నారు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు, ఈ ప్రాంతానికి విద్యా విద్యావేత్త అయిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఉండడం ఈ ప్రాంత ప్రజలు అదృష్టమన్నారు, అభివృద్ధి కోసం ప్రతిక్షణం ఆలోచిస్తారని, మా సహకారం ఎల్లప్పుడూ ఈ ప్రాంతంపై ఉంటుందని మంత్రి పేర్కొన్నారు, అనంతరం ఎక్సైజ్ టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

మిగతా 2లో

సూర్య
www.suryaa.com



## సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి
## మొక్కజొన్న పంటను పరిశీలించిన ఏఈఓ భరత్ కుమార్



**లింగాల, మేజర్ న్యూస్:** పంటలకు సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి సాధ్యమని వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్ అన్నారు. శు క్రవారం సూరాపూర్, మద్ధంపూర్ గ్రామాల శివారులలో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ కుమార్ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో ప్రస్తుతం కత్తెర పురుగు ఉధృతి ఎక్కువ ఉన్నందున ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి మొవ్వులలో పడేలా పిచికారి చేసుకోవాలి లేదా క్లోరాంట్రోనిలిప్రోల్ -60 మిల్లీ లీటర్లు ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. పంట 30-35 రోజుల దశలో వత్తుగా ఉన్న మొక్కలను తీసివేసి ఎకరాకు 4 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను మొక్కల కాండం సుడులలో వెయ్యాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు జాగ్రత్తలను వివరిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన. కలెక్టర్ బాధావత్ సంతోష్..



**వెల్దండ మేజర్ న్యూస్ :** మండల తహ సిల్దార్ కార్యాలయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్. శుక్రవారం. ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కార్యాలయంలోని. భూభారతి కి సంబంధించిన పలు అంశాల. పత్రాలను. తహసిల్దార్. కార్తీక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. జిల్లాలోని 20. మండలాలు మునిసిపాలిటీల లో జూన్ 3 నుండి 20 వరకు జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో 16 వేల పైచిలుకు భూములకు సంబంధించిన ఫిర్యాదులు రావడం జరిగిందని. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి. పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ సిల్దార్. కిరణ్ కుమార్. ఆర్ ఐ శంకర్ నాయక్. రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వేగంగా పెరుగుతున్న ప్రపంచ జనాభా
## వైద్య అధికారి డాక్టర్ సంధ్య



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ప్రపంచ జనాభా వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో వనరుల కొరత, పర్యావరణ క్షీణత, ఆరోగ్య సంరక్షణ, విద్య, ఉపాధి వంటి సవాళ్లపై దృష్టి సారించాలని వైద్యాధికారి డాక్టర్ సంధ్య అన్నారు. జనాభా నియంత్రణ మరియు సుస్థిర అభివృద్ధి ద్వారా భవిష్యత్ తరాలకు వనరులను సంరక్షించడం లక్ష్యంగా పెట్టుకోవాలని, మాతా, శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రపంచ జనాభాలో యువత పెద్ద భాగంగా ఉన్నందున, వారి విద్య, ఉపాధి, మరియు నాయకత్వ అవకాశాలను మెరుగుపరచడానికి అందరం కృషి చేయాలని అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సంధర్భంగా తెల్కపల్లిలో నిర్ణయించారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వీర్ పాల్, సీనియర్ అసిస్టెంట్, ఆరోగ్య సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాలు పాల్గొన్నారు.

## ఏబీవీపీ మండల అధ్యక్షునిగా. శ్రీకాంత్..



వెల్దండ. మేజర్ న్యూస్. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మండల నూతన కమిటీ సమావేశాన్ని గురువారం. మండల కేంద్రంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రశాంత్. హాజరయ్యారు. ఈ సందర్భంగా వెల్దండ ఏబీవీపీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షునిగా. రేణు కుంట్ల శ్రీకాంత్. మండల కో కన్వీనర్ గా శివ చరణ్. ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా నాగరాజు తో పాటు మరికొంతమందినీ కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీకాంత్. మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి అధ్యక్షునిగా ఎన్నిక చేసిన నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమించి సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వలసవాదులకు చీరలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్న చాటుకున్న హైమావతి మల్లేష్ యాదవ్ దంపతులు



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన హైమావతి మల్లేష్ దంపతులు స్వంత ఖర్చులతో బతుకుదెరువు కోసమని అజ్జకొల్లు గ్రామానికి వచ్చిన వలసవాదులకు చీరలను తెప్పించి అందజేశారు. గద్వాల జిల్లాలోని చుట్టు ప్రక్కల గ్రామాల నుండి పంట పొలాల పనులకై జీవనోపాధి కోసం వచ్చిన వారికి నివాసం ఉండుటకు గత కొన్ని వారాలుగా హైమావతి మల్లేష్ దంపతులు వారి ఇంటి వద్ద స్థావరాలను ఏర్పాటు చేసి శుక్రవారం నాడు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వలసవాదులు ఆ దంపతులను కొనియాడుతూ మాట్లాడారు. అన్ని సౌకర్యాలను అందుబాటులో ఉంచి నూతనంగా బట్టలు ఇప్పించిన హైమావతి,మల్లేష్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉన్నత కుటుంబంలో ఉన్న వారు నిరుపేద ప్రజలపై ప్రేమానురాగాలు చూపించడం ఎంతో అభినందనీయంగా ఉందని అందరి ఆశీర్వాదాలు వారిపై ఉండాలని ఆకాంక్షించారు.

## గద్వాల్ డీఎస్పీ కార్యాలయం ని సందర్శించి అకస్మాత్తుగా తనిఖీ చేసిన గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు ఐపీఎస్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతలు, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవల నాణ్యతను పర్యవేక్షించేందుకు గద్వాల్ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస్ రావు, ఐపీఎస్ గద్వాల్ డీఎస్పీ కార్యాలయంలో అకస్మాత్తుగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా ఏసీ /ఎస్టీ కేసులపై త్వరితగతిన యాక్షన్ తీస్కోవాలి. గ్రేవ్ కేసులపై టైం బౌండ్లు తయారు చేసి త్వరితగతిన ప్లాన్ అఫ్ యాక్షన్ తీసుకోవాలి. కన్విక్షన్ రేట్ పెంచాలి. వర్షాకాలం మొదలైనందువలన రైతులు పొలం పనుల్లో నిమగ్నమై ఉంటారు. ఈ సమయంలోనే నకిలీ విత్తనాల పంపిణీ పై దృష్టి సారించాలి. వరకట్న వేధింపు కేసుల్లో త్వరితగతిన యాక్షన్ తీసుకోవాలి. సైబర్ నేరాలు,మత్తు పదార్థాల వినియోగంపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించమని సూచించారు. డి ఎస్పీ కి కార్యాలయ నిర్వహణ, దర్యాప్తు ప్రగతి, రిజిస్టర్లు, హాజరు పుస్తకాలు, ఫిర్యాదుల నమోదు తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు. అలాగే, ప్రజల ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు, పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కార పరిస్థితులను సమీక్షిస్తూ, విచారణలో వేగం తీసుకురావాలని డి.ఎస్పీ కి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల పట్ల పోలీసుల ప్రవర్తన మర్యాదపూర్వకంగా ఉండాలి. కార్యాలయ వాతావరణం ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి. ప్రతి పోలీస్ సిబ్బంది విధులను నిబద్ధతతో నిర్వర్తించాలి అని సూచించారు.

## రైతులు, ఖాతాదారుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న బ్యాంక్ మేనేజర్

### - యూనియన్ బ్యాంకు ఎదుట రైతులు, ఖాతాదారులు ఆందోళన



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ లోని రైతులు, ఖాతాదారుల పట్ల బ్యాంకు మేనేజర్ రమేష్ నిర్లక్ష్యం వహిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని నిరసిస్తూ యూనియన్ బ్యాంక్ ఎదుట రైతులు, ఖాతాదారులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు, ఖాతాదారులు మాట్లాడుతూ బ్యాంకు అధికారులు బ్యాంకులో నెట్ వర్క్ రావడం లేదని మధ్యాహ్నం రెండు గంటల నుంచి బ్యాంకుకు తాళం వేశారని అన్నారు. ఉదయం రైతుల నుంచి క్రాపు లోన్లు కట్టించుకుని డాక్యుమెంట్లు తీసుకోవడం లేదని అన్నారు. బ్యాంకులో ఏదైనా సమస్య గురించి మేనేజర్ రమేష్ ను అడిగితే సమాధానం చెప్పకుండా రైతులు, ఖాతాదారుల పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పంట రుణాలు, గోల్డ్ రుణాల కోసం బ్యాంక్ చుట్టూ తిరుగుతున్న రుణాలను సకాలంలో ఇవ్వడం లేదని చెప్పారు. బ్యాంకు ముందు రైతులు, ఖాతాదారులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఏఎస్ఐ అంజయ్య సిబ్బందితో వచ్చి ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి నచ్చచెప్పి బ్యాంకు మేనేజర్ రమేష్ తో రైతులు, ఖాతాదారులతో మాట్లాడివ్వడంతో ఖాతాదారులు, రైతులు ఆందోళనను విరమించారు. ఇప్పటికైనా బ్యాంకు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రైతులు, ఖాతాదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు, ఖాతాదారులు కోరుతున్నారు.

## పెద్దకొత్తపల్లి లో ఉల్లాస్ యాప్ పై అవగాహన సదస్సు



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం ఉల్లాస యాప్ పై ఎంపీడీవో ఆఫీస్ సిబ్బందికి, మహిళా సంఘం లీడర్లకు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళా సంఘం సభ్యులచే గ్రామాలలోని ప్రతి నిరక్షరాస్యుని వివరాలను అప్లో నమోదు చేయించాలని సూచించారు. నిరక్షరాస్యత ఎక్కడ ఉన్న అక్కడ అభివృద్ధి జరగదని ఈ విషయాన్ని గ్రామాల్లోని నిరక్షరాశులకు తెలియజేసి వారిని చదువుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహిళా సంఘం లీడర్లకు ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేయడంలో సహాయపడాలని తెలిపారు. ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది యాప్ నిర్వాహణలో ఉండే ఇబ్బందులను మహిళా సంఘం లీడర్లకు తెలియజేసి వివరాల నమోదుకు సహకరించాలన్నారు. మండలంలో అందరం సమన్వయంతో పనిచేసి నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు 100% కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన ఉపాధ్యాయులు, మండల మహిళా సంఘం సమైక్య సభ్యులు, సిబ్బంది, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట డివిజన్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీ ఎన్నిక

### - అధ్యక్షుడు కార్యదర్శులుగా మీసాల సుధాకర్, బొంత ప్రభాకర్





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట డివిజన్ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ నూతన కమిటీని శుక్రవారం స్థానిక ఎంబి చర్చ్ ఆవరణలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సమక్షంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా మీసాల సుధాకర్, బొంత ప్రభాకర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు గా ఈజీ జేమ్స్, కమిటీ ఉపాధ్యక్షులుగా బాలయ్య, సహాయ కార్యదర్శిగా వరప్రసాద్ కోశాధికారిగా ఎం సుందర్ రాజ్ ఈసీ మెంబర్స్ గా అబ్బాలోము, మల్లేష్, రాఘవేందర్, శాంతారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ క్రిస్టియన్ వెల్ఫేర్ సొసైటీ కోసం ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు డివిజన్ క్రిస్టియన్ సొసైటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఎమ్మెల్యే సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు అలాగే క్రిస్టియన్ సొసైటీకి కమ్యూనిటీ భవనం కావాలని ఎమ్మెల్యేనీ కోరడంతో సానుకూలంగా స్పందిస్తూ సొసైటీకి స్థలంతో పాటు, కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,నియోజకవర్గంలోని పాస్టర్లు అభిమానులు పాల్గొన్నారు.

## త్వరలో శేషం పల్లి పాఠశాల పున: ప్రారంభం



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఈ సంవత్సరము విద్యార్థులు లేకపోవడము వలన మూత బడిన శేషంపల్లి పాఠశాల త్వరలో పున:ప్రారంభం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేస్తామని ఎంఈఓ సురేష్ తెలిపారు. జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని శేషం పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలను. మండల విద్యాధికారి సురేష్ శుక్రవారం సందర్శించి ఆ గ్రామ పెద్దలైన మాజీ సింగల్ విండో చైర్మెన్ తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాప్ ఇతర గ్రామ పెద్దలను కలిసి పాఠశాలకు విద్యార్థులను పంపినట్లయితే మళ్ళీ పాఠశాలను మూసివేయకుండా నిర్వహిస్తామని ఎంఈఓ సురేష్ తెలిపారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లి దండ్రులు కూడా వారి అంగీకరించారు. శేషం పల్లి పాఠశాలను తిరిగి పునః ప్రారంభం చేయడానికి విద్యార్థులను బడికి పంపిస్తూ అన్ని రకాలుగా సహాయ సహకారములు అందించడానికి సిద్ధముగా ఉన్నందున పాఠశాలను సోమవారం రోజు పునః ప్రారంభము చేయడానికి అన్నీ ఏర్పాట్లు చేయడము జరిగిందని మండల విద్యాధికారి సురేష్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పంచాయతీ కార్యదర్శి రూపారాణి అంగన్వాడి టీచర్ అనిత , పరమన్న సి ఆర్ పి, సురేష్ జిహెచ్ఎం తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీఓ గా అర్ వెంకటేశ్వర్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ ఎంపీడీఓ గా వెంకటేశ్వర్ రెడ్డి పదవి బాధ్యతలు తీసుకున్నారు. నూతన ఎంపీడీఓ కి సూపర్ డెంట్ శోభరాణి, శ్రీనివాస్ రెడ్డి, తులసి, గ్రామపంచాయతి కార్యదర్శిలు శేఖర్ రెడ్డి, కవిత, కె శ్రీనివాస్ రావ్,వై జ్యోతి,యం కల్పన,కృష్ణయ్య, ఆంజనేయులు, కే రాఘవేందర్,టి రామకృష్ణ, లక్ష్మి, రాఘవేందర్ గౌడ్, సురేందర్ రెడ్డి,పి సౌందర్య, ఎం జ్యోతి, కే రాఘవేందర్, వై అనిత,యశోద, కృష్ణ, సనా తబుసం, బాలస్వామి,రవి తదితరులు సన్మానం చేశారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న బాసు హనుమంతు



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శుక్రవారం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ బాసు హనుమంతు నాయుడు మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వాల్మీకి పూజారులు అర్చనలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వం పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలి..



**కోస్గి మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుండుమాల్ మండలంలోని వివిధ గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులతో తపస్ సంఘం సభ్యత్వం నమోదు నిర్వహించారు.ఈసందర్భంగా తపస్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా తపస్ ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు మరియు ఉపాద్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే పిఆర్సి ప్రకటించి అన్ని డిఏలు ఇవ్వాలని అన్నారు.ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పరంధాములు, గిరిజ, అధ్యక్షులు రాఘవేందర్, ప్రధాన కార్యదర్శి అనంతయ్య, సభ్యులు రాఘవేందర్ గౌడ్, రాజశేఖర్,రామకృష్ణ ,బిచ్చయ్య ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ 42% పెంపు చేస్తూ క్యాబినెట్ ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేసిన

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ 42% పెంపు చేస్తూ మంత్రి వర్గ సమావేశంలో ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ లకు రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గన్నికి బిసి సమాజం నుండి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ పెంపు చారిత్రాత్మక నిర్ణయమని,బీసీల రాజకీయ ఎదుగులదలకు ప్రజా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశంలోనే సంచలనం,తెలంగాణ రాష్ట్ర నిర్ణయం దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచి,బీసీలకు న్యాయం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ పెంచుతూ మంత్రి వర్గ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, తెలంగాణ రాష్ట్ర మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే బీసీ రిజర్వేషన్ 42% పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ కి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## నేడు నాగపూర్ గ్రామంలో గ్రామసభ కార్యక్రమం

**రేవల్లి మేజర్ న్యూస్ :** నాగపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం శనివారం రోజున పంచాయతీ కార్యదర్శి ఉమా ఆధ్వర్యంలో గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో 2024 - 25 సంవత్సరానికి సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క సామాజిక తనిఖీకి సంబంధించిన విషయమై గ్రామసభ ఉదయము 10 గంటలకు మొదలవుతున్నదని పంచాయతీ కారోబార్ మిద్దె భూషణ్ తెలిపారు.

## జిల్లాలో ఎక్కువమంది ప్రయోజనం పొందే విధంగా కృషిచేయాలి

**- జిల్లా కలెక్టర్ బియం.సంతోష్**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కలెక్టర్ ఛాంబర్ నందు తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ రెగ్యులర్ విద్యాసంస్థల ద్వారా పొందే సర్టిఫికేట్‌కు సమానమని,దీనివల్ల ఉన్నత విద్య,ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగ అవకాశాలు,పదోన్నతులు తదితర అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ ప్రవేశాల ద్వారా ముఖ్యంగా ఉద్యోగం చేస్తున్న యువత,వివాహిత మహిళలు, విద్యాభ్యాసం మధ్యలో ఆగిపోయినవారు, గృహిణులు, వయోజనులు,సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారు తమ విద్యను కొనసాగించేందుకు ఒక చక్కటి అవకాశం లభిస్తుందని తెలిపారు. పదవ తరగతి కోసం కనీసం 14 సంవత్సరాలు,ఇంటర్ కోసం 16 సంవత్సరాల పైబడిన వారు అర్హులని తెలిపారు.ఇంటర్ కోర్సు చదవాలనుకునే వారు టెన్త్ పాస్ అయిన ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలని అన్నారు.ఓపెన్ స్కూల్ ద్వారా ఎలాంటి వయస్సు పరిమితి లేకుండా,తక్కువ ఖర్చుతో,ఉచిత పాఠ్యపుస్తకాలతో,క్రెడిట్ బదిలీ, పునఃప్రవేశం,సంవత్సరానికి రెండు పరీక్షల అవకాశాలతో అవకాశం లభిస్తుందని తెలిపారు.పదో తరగతికి రూ.1150/-, ఇంటర్మీడియట్‌కు రూ.1500/- ఫీజు ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు తమ పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు,ఆధార్ కార్డ్,జనన ధృవీకరణ పత్రం,విద్యార్హత పత్రాలు ఉండాలని సూచించారు.దరఖాస్తు ప్రక్రియకు సంబంధించి,పూర్తి వివరాలు సమీప ఓపెన్ స్కూల్ అధ్యయన కేంద్రాల వద్ద లేదా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.జిల్లాలో ఎక్కువమంది ప్రయోజనం పొందే విధంగా కృషిచేయాలని అధికారులను సూచించారు.ఆసక్తి గల వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజ్,జిల్లా సంక్షేమ అధికారి సునంద,జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక,తదితరులు, పాల్గొన్నారు.

## ధన్వాడ గ్రామ పంచాయతీ సెక్రటరీని నిలదీసిన మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు.





**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో గత రెండు నెలలుగా కంసన్ పల్లి రోడ్డుకు మధ్యలో గుంత పడి ప్రజలు అవస్థ పడుతుంటే ఎవరికి కనిపించడం లేదా. ఇదే విశయమై బీఆర్ఎస్ అధ్వర్యంలో పంచాయతీ కార్యలయంలో కార్యదర్శిని కలిసి సమస్యను విన్నవించి నిలదీయడం జరిగింది పంచాయతీలో నిదుల కొరత ఉందంటు గ్రామ కార్యదర్శి బీఆర్ఎస్ నాయకులకు సమాచారం చెప్పుకొచ్చారు. కాగా ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గతంలో ధన్వాడ వచ్చినప్పుడు ధన్వాడ మా ఊరు ఇక్కడ ఏ సమస్య కూడా పెండింగ్ లో ఉంచరాదు ఏ చిన్న సమస్యా జరిగినా వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రజల ముందు ఆదేశాలిస్తే రెండు నెలలైనా ఈ గుంత పరిస్థితి ఎమ్మెల్యే కి కనిపించలేదా. ఎమ్మెల్యే మాటలు కేవలం ప్రజలముందు మైకు ముందు మాత్రమే గొప్పలు చెప్పారు మరి ఇక్కడ గుంత ఏర్పాడి రెండు నెలలౌతున్నా రెండు లక్షలు గుంత మరమ్మత్తుకు ఎమ్మెల్యే గారు మంజూరు చేయడం చేతకాదా లేకా అధికారులు మాకెందుకులే అనుకున్నారా సమస్యలు పరిష్కారించాలని అధికారుల వద్దకు వేళ్తుంటే అధికారులు మాత్రం మాతో ఏం డబ్బులు లేవని చేతులెత్తేస్తున్నారు. దీన్ని బట్టి చూస్తే కాంగ్రెస్ సర్కార్ ఏం చేస్తుందో అధికారుల మాటల ద్వారానే తెలుస్తోంది ఎమ్మెల్యే సొంత ఊరిలో ఒక గుంత పూడ్చి లేని సర్కార్ ఉందంటే అది ఎమ్మెల్యేకే సిగ్గుచేటు కాదా అంటూ బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు సమస్యలు పరిష్కారించాలని బీఆర్ఎస్ నాయకులు అధికారులను అడుగుతుంటే చేతులెత్తేస్తే మరి సమస్యలు ఎవరు పరిష్కారిస్తారు. అధికారులు ఎవరు పట్టినట్లు ఉంటే ఎలా. గ్రామ పంచాయతీ దగ్గర నిధులు లేకపోతే కనీసం తాత్కాలిక మరమ్మత్తులు ఐనా చేయించాలి కానీ ఎవరూ పట్టనట్లు ఉంటే గ్రామాన్ని ఎవరు పట్టంచుకోలని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేయాలని కోరగా రేపు తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపడతామని గ్రామ పంచాయతీ సెక్రటరీ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లేష్ గౌడ్,కే.శివారెడ్డి ,వడ్ల శాంతి కూమార్, ఇర్ఫాన్, చెట్టు కింద రాము, అంజీ, మెకానిక్ భాను, కృష్ణ దాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**- బిసిలకు 42% రిజర్వేషన్ కల్పించుటకు ఆర్డినేన్స్ జారీ**

**- తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుములరేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం**



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ వై ఎస్ రాజశేఖరరెడ్డి చౌరస్తాలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుకు ఆర్డినేన్స్ జారికి సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తు గద్వాల నియోజకవర్గం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షులు తెలుగు గోవింద్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాట్లాడుతూ మన ప్రియతమ నేత బీసీ పక్షపాతి, బడుగుబలహీన వర్గాల ఆశజ్యోతి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ చూడకుండా వదిలేయకుండా బీసీలకు న్యాయం జరగాలన్న సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర రిజర్వేషన్లలో బిసిలకు 42% పెంచుతు ఆర్డినేన్స్ ను వెలువడించిన ఘన నాయకులు సీఎం రేవంత్ రెడ్డి ఆయనకు ఎల్లకాలం పూర్తి మద్దతును తెలుపుతామని ఈ శుభ సందర్భంగా పాలాభిషేకం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలొ జమ్మలమ్మ ఆలయ చైర్మన్ వెంకట్ రాములు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గోన్పాడు మాజీ సర్పంచ్ మజీద్ మాజీ ఎంపిటీసీ రామన్ గౌడ్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ మురళి నరహరి శ్రీనివాస్ నరహరి గౌడు శ్రీనివాసులు పూడూరు కృష్ణ జమ్ములమ్మ ఆలయ మాజీ చైర్మన్ సతీష్ జమ్మలమ్మ ఆలయ డైరెక్టర్ పాలెం వెంకటేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు నాయకులు ధర్మానాయుడు గంట రమేష్ వంట భాస్కర్ సంఘాల నరసింహులు బంగి సుదర్శన్ బొట్టు సుధాకర్ రామాంజనేయులు దవులు అన్వర్ మోబిన్ నాగేందర్ యాదవ్ నాగుల్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ కొత్త గణేష్ మోహన్ యాదవ్ఎంపీ ప్రవీణ్ రామకృష్ణ జమ్మిషెడి ప్రవీణ్ ప్రీతం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి...



**కోస్గి మేజర్ న్యూస్ :** మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఓ ఏం ఐఎఫ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ నారాయణ సూచించారు.శుక్రవారం కోస్గి మండల కేంద్రంలో ఓ ఎం ఐ ఎఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు ప్రభుత్వ పథకాలు వివిధ శాఖ లబ్ది పొందే స్కీములు మరియు ఆర్థిక సామాజిక అభివృద్ధి గురించి వివరించారు.బాల్య వివాహాలు, బాల కార్మికుల నిర్మూలన, మూఢనమ్మకాల, జోగిని వ్యవస్థ నిర్మూలన వంటి అంశాల మీద అవగాహన కల్పించారు. సంస్థ ద్వారా అనాధ విద్యార్థులకు విద్యను, పేద మహిళల ఆరోగ్యం,మహిళలపై జరుగుతున్న కుటుంబ వరకట్నం వేధింపుల పట్ల వారికి సూచించారు. ఇంటర్మీడియట్ చదివి ఆపై చదువులు చదవలేక ఆర్థిక స్తోమత లేని వారికి ఒకేషనల్ ట్రైనింగ్ రెసిడెన్షియల్, కెరియర్ డబ్ల్యూ డి సి కేంద్రాల ద్వారా ఉచిత కుట్టు శిక్షణ ఇస్తూ , తెలంగాణ ప్రభుత్వం సెట్విన్ గుర్తింపు సర్టిఫికెట్లు అందించి , స్వచ్ఛందంగా జీవనోపాధి కల్పించుకొని అభివృద్ధి కావాలని మహిళలకు సూచించారు.ఈసందర్భంగా నారాయణపేట జిల్లా సఖి కేంద్రం కవిత, సోషల్ కౌన్సిలర్ కేస్ వర్కర్ చంద్రకళ, అనిత,బిహెచ్ఈడబ్ల్యూ అధికారులు పాల్గొని గ్రామీణ ప్రాంతాల్లో పేద మహిళలకు ఉపయోగపడే అంశాల పట్ల మహిళలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఈశ్వరము, కోఆర్డినేటర్ ఈశ్వప్ప, కోఆర్డినేటర్ రాములు, ఆరోగ్య కార్యకర్తలు,శారద,పద్మ, సులోచన,విజయలక్ష్మి. శృతి. లక్ష్మి,నరసమ్మ,మండల పరిధిలోని వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## లైబ్రేరియన్ ఏర్పాటుకు 4 లక్షలు విరాళం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలంలోని పెనిమెల్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో లైబ్రేరియన్ ఏర్పాటుకు అదే గ్రామానికి చెందిన దాతలు ముందుకు వచ్చారు. గ్రామానికి చెందిన కీర్తిశేషులు మారం శశిరేఖమ్మ జ్ఞాపకార్థంగా ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని తన కుమార్తె అయిన పరిగి మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు హరీశ్వర్ రెడ్డి సతీమణి గిరిజా రెడ్డి పాఠశాల లైబ్రేరియన్,మెటీరియల్ కోసం గురువారం ప్రకటించి శుక్రవారం రోజు మండల విద్యాధికారి చంద్రశేఖర్ సమక్షంలో భూమి పూజ చేసి 4 లక్షల చెక్కును అందజేశారు.దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి ఆమెను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ పెద్దలు ,మాజీ జడ్పీటీసీ నిరంజన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి భాస్కర్, మాజీ ఎంపిటిసి బొల్లె వీరయ్య,మాజీ సర్పంచ్ గద్దల వీరయ్య,బొడ్డుపల్లి అంజి ,పాఠశాల హెచ్ఎం నర్సింహ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు పొలం బాట



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** ఉప్పునుంతల మండలం లక్ష్మాపూర్ గ్రామంలో ప్రత్తి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు ప్రస్తుత వాతావరణ దృష్ట్యా ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నందున ఎసిఫెట్ 320గ్రా.ఒక ఎకరానికి లేదా ఇమిడాక్లోప్రిడ్ 300 మి. లీ ఎకరానికి/200 లీటర్ల నీటిని కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు వ్యవసాయ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏం. ఏ. ఓ. కే. రమేష్, ఏ.ఈ.ఓ పి.రాగసంధ్య మాజీ సర్పంచ్ కాల్వ గోవర్ధన్ రెడ్డి,రైతులు మంగ రేణయ్య,మంగ వెంకటమ్మ, పానుగంటి హుస్సేన్ పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ల్యాబ్ టెక్నీషియన్. సి సి కుంట పి హెచ్ సిఎస్. మునేశ్వరి.



**చిన్న చింతకుంట .మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులను నిర్వహిస్తున్న ఎస్. మునేశ్వరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ నిర్దేశించిన విధులను అంకిత భావంతో పనిచేసినందుకు శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఇన్చార్జి డి ఎం హెచ్ ఓ డాక్టర్ పద్మజ, డాక్టర్ భాస్కర్ నాయక్, డాక్టర్ మల్లికార్జున్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు .ప్రభుత్వ దవఖానా లో ల్యాబ్ టెక్నీషియన్ గా అంకితభావంతో ఉత్తమ సేవలందించినందుకు ఈ ఉత్తమ అవార్డు రావడం సంతోషాన్నిచ్చిందని ల్యాబ్ టెక్నీషియన్ మునేశ్వరి తెలిపారు.ఈ అవార్డు నాకు మరింత బాధ్యతను పెంచిందని ఆమె తెలిపారు.

## బాధితుడిని పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన తెలుగు మొగులయ్య అపెండెక్స్ నొప్పితో బాధపడుతూ వనపర్తి సురక్ష ఆసుపత్రిలో చేరగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున మొగులయ్యను వైద్యుల సహాయంతో అపెండెక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ విషయం గ్రామ టిఆర్ఎస్ నాయకుడు తెలుగు వెంకటేష్ ద్వారా మాజీ మంత్రికి తెలియపరచగా తక్షణమే హాస్పిటల్ కు చేరుకుని బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని పార్టీ పరంగా ఆదుకుంటామని ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. బాధితుని పరమశించిన వారిలో వనపర్తి జిల్లా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంకటాపూర్ గ్రామం మాజీ ఉపసర్పంచ్ చంద్రుడు, టిఆర్ఎస్ నాయకులు వెంకటేష్, పెద్ద బోయ తిరుపతయ్య , వనపర్తి జిల్లా నాయకులు తదితరులు పాల్గొని బాధితుని పరామర్శించారు.

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం తప్పనిసరి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సిడిపిఓ భాగ్యమ్మ తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు, అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఒక పూట సంపూర్ణ పౌష్టికాహార భోజనం అందిస్తున్నట్లు సిడిపివో భాగ్యమ్మ తెలిపారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అలివేలు, అంగన్వాడి సిబ్బంది, చిన్నారుల తల్లులు, పిల్లలు తదితరులు ఉన్నారు.

# సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒక్కటే మార్గం

- ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య
- యాదవుల కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం రూ. 5 లక్షల ప్రొసిడింగ్ అందజేత
- దేవరకద్ర ఎమ్మెల్యే. జి మధుసూదన్ రెడ్డి





**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్ద వడ్డేమాన్ గ్రామంలో నీ జిల్లా పరిషత్ హై స్కూల్ లో రూ 20 లక్షల నిధులతో చేపట్టిన పాఠశాల మౌలిక వసతులు, డ్యూయల్ డెస్క్ లు, సైన్సు, కంప్యూటర్ ల్యాబ్ లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ప్రజా ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుందన్నారు. ప్రైవేట్కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గమని తెలిపారు. అంతకుముందు మండల పరిధిలోని ధమగ్నాపూర్ గ్రామంలో యాదవుల కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ. 5 లక్షల ప్రొసీడింగు కాపీని కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు ఎమ్మెల్యేకు యాదవ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీఈఓ ప్రవీణ్ కుమార్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి, ఎంఈఓ పి మురళీకృష్ణ, దేవరకద్ర మార్కెట్ చైర్మన్ కథలప్ప, కురుమూర్తి స్వామి దేవస్థానం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి, తహసిల్దార్ కె .ఎల్లన్న, కాంగ్రెస్ నాయకులు వట్టెం శివకుమార్, రాఘవేందర్ రెడ్డి, రంజిత్ కుమార్ రెడ్డి, వెంకటేష్,అమరేష్, బాలకృష్ణారెడ్డి గోవర్ధన్ రఘుపతి రెడ్డి ఎద్దుల మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం



**కోడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాక సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘు వర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మండల కేంద్రంలో సిసి రోడ్డు నిర్మించామని, అదేవిధంగా నర్సాయిపల్లి ఎక్స్ రోడ్ నుంచి చెన్నారం బీటి రోడ్డు మంజూరు చేస్తే పనులు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. కర్రెన్న బండ తండాలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసాం కానీ ఇప్పుడున్న నాయకులు ఎందుకు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడం లేదని ఆయన ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులు పండించిన ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కావని ప్రస్తుతం ధాన్యం కొనుగోలు విషయంలో తరుగు పేరుతో రైతులను మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల అమలులో మోసపూరిత వైఖరిని నిలదీయాలని ఆయన కార్యకర్తలకు సూచించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుని పని చేసుకోవాలని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సూర్య రాజశేఖర్ గౌడ్, కోడేరు గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, మాజీ సర్పంచులు సత్యనారాయణ యాదవ్ ,శివారెడ్డి ,వెంకటస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రుక్మారెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ఒక కీలక పథం యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం



**ధన్వాడ మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాయ్స్ ధన్వాడ లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు పాఠశాల విద్యా శాఖ సంయుక్తంగా అమలు చేస్తున్న యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా, పాఠశాలలో పలు పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టబడ్డాయి. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులలో పర్యావరణంపై అవగాహన పెంచడం, బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.ఈ ప్రోగ్రాం కింద, ఔషధ మొక్కల తోట ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల విద్యార్థులకు ఆయుర్వేద ఔషధ మొక్కల ప్రాముఖ్యతపై అవగాహన ఏర్పడుతోంది. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులలో ప్రకృతి పట్ల గౌరవభావాన్ని పెంచే విధంగా ఉండగా, సమాజానికి కూడా ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి %-% "నేడు కొమ్మలు నాటితే రేపటి తరం జీవించగలదు" అనే సందేశాన్ని స్పష్టం చేస్తున్నాయి.ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఎర్త్ లీడర్లు, హెడ్ మాస్టర్ నరసింహ చారి, సైన్స్ టీచర్స్ సౌభాగ్యాలక్ష్మి, వెంకటమ్మ ఉపాధ్యాయ బృందం, మరియు సి జీ అర్ సభ్యులు చురుకుగా పాల్గొన్నారు. పిల్లలు స్వయంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవడం, నీటి పరిరక్షణ మార్గాలను పరిశీలించడం చూస్తుంటే భవిష్యత్ మన చేతుల్లో సురక్షితంగా ఉందనే నమ్మకం కలుగుతోంది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్న పాఠాలకే కాకుండా, జీవిత పాఠాలను కూడా పొందుతున్నారు.

# సంత బజారు స్థలాన్ని జీపీకి సాధించి గ్రామస్థుల కల సాకారం చేసిన జీఎంఆర్



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** గత నలభై సంవత్సరాలుగా చిక్కుముడిగా ఉన్న మండల కేంద్రంలోని బస్టాండు వెనుక ఉన్న 21 వ సర్వే నెంబరు లోని 20 గుంటల ప్రభుత్వ భూమి ఎట్టకేలకు జీ పీ కీ అందించి అడ్డాకుల గ్రామస్తుల కలను జీ ఎం ఆర్ సాకారం చేశారని మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సంత బజారు స్థలంలో స్థానికేతరులు స్థలాన్ని ఆక్రమించుకొని డబ్బాలు వేసి కొంతమంది వ్యాపారాలు నిర్వహించుకుంటూ మరికొందరు ఇతరులకు అద్దెకు ఇచ్చి ఆదాయం పొందుతున్నారని, గత పాలకుల నిర్లక్ష్యం వలన సంత బజారు స్థలం మరింత ఆక్రమణకు గురైందని నాయకులు విమర్శించారు. కాగా ఈ విషయమై స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో అట్టి స్థలాన్ని గ్రామపంచాయతీకి బదలాయించడానికి కలెక్టర్, ఆర్డీఓ, జిల్లా పంచాయతీరాజ్ అధికారులతో ఎంఎల్ఏ చర్చించి విజయం సాధించారని ఆనందం వెలిబుచ్చారు. కాగా గ్రామపంచాయతీకి నికరంగా ఆదాయం వచ్చే విధంగా సంత బజారులో వ్యాపార సముదాయాలను నిర్మించడానికి ఎం ఎల్ ఏ కృషి చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విజయమోహన్ రెడ్డి,,మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ అహ్మద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథరెడ్డి, వేగనాథ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు హనుమంతు, మోహన్ రాములు, బాలయ్య, రామన్న, ఆజం, ప్రశాంత్ రెడ్డి, జగదీష్ చారిలు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లో హమాలి సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** మదనాపురం మార్కెట్ యార్డ్ లో హమాలి సంఘం భవన నిర్మాణం కోసం నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి .అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత పదేళ్లు అధికారంలో ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, నిరంతరం చమటోడ్చే కార్మికుల కష్టాలను గుర్తించి, వారు విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు. హమాలి సంఘం సభ్యులు మాట్లాడుతూ మేము అడగంగానే ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హమాలి భవనం మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగా ప్రశాంత్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, పావని, విజయ్,వెంకట్ నారాయణ, వడ్డే కృష్ణ, జగదీష్ ,హనుమాన్ రావ్, టీ సీ నాగన్న, అంజాద్ అలీ, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చారకొండ ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన విజయ్భాస్కర్



**చారకొండ: మేజర్ న్యూస్ :** చారకొండ మండల నూతన ఎంపీడీవోగా విజయభాస్కర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ సూర్యపేట జిల్లాకు బదిలిపై వెళ్లారు. కల్వకుర్తిలోని ఎంపీడీవో కార్యాలయంలో సూపరిండెంట్గా పనిచేస్తున్న విజయ్ భాస్కర్ చారకొండకు ఎంపీడీవోగా వచ్చారు. ఈసందర్భంగా ఎంపీడీవో విజయ్ భాస్కర్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు.

## బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఏ ఎమ్ హెచ్ మహబూబ్నగర్ చీఫ్ మేనేజర్ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలో ఉన్న వింజమూరు గ్రామపంచాయతీ లోని సామాజిక భద్రత పథకాలపై, బ్యాంకు రుణ ఉత్పత్తులపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు, ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రోసిడింగ్ అధికారి రవికుమార్, ఫీల్డ్ ఆఫీసర్ చెన్నకేశవులు హాజరై మాట్లాడుతూ, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం ద్వారా చిన్న వ్యాపారులకు మేలు జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా డైరీ, గొర్రెలు మేకలు పౌల్ట్రీ పెంపకం పశుపోషణ పక్షుల పెంపక అభివృద్ధికి రుణసదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు . బ్యాంకుకు సంబంధించిన పలు అంశాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ,మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భీఆర్ఎస్ పార్టీని మండలంలో బలోపేతం చేస్తా
## మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి సమక్షంలో భీఆర్ఎస్ పార్టీ కోసం నిరంతరం పనిచేసే మండలంలో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని కొత్లాబాద్ మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మాజీ ఎంపిటిసి రాజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని తెలిపారు. నారాయణపేట నియోజకవర్గం లో పార్టీ గురించి అడిగి పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని ఎమ్మెల్సీ కవిత తెలియజేశారని తెలిపారుమండలంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని తెలియజేయడం జరిగిందని తెలిపారు.

## వాలీబాల్ క్రీడా కారులకు టి షర్ట్ ల పంపిణీ



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని డిగ్రీ కళాశాల గ్రౌండ్స్ లో వాలీబాల్ క్రీడా కారులకు బిజెపి జిల్లా స్పోక్ పర్సన్ బలవర్ధన్ గౌడ్, బి అర్ ఎస్ నాయకుడు జయరాజ్ లు శుక్రవారం టి షర్ట్ లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్య స్థితిని దృఢంగా చేస్తాయని అన్నారు. యువకులు క్రీడలను ఆడడం వలన వారికి భవిష్యత్ లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడా కోటల్లో భర్తీ చేసే ఉద్యోగాలను సైతం కొట్ట వచ్చునని అన్నారు. యువకులను ప్రోత్సహించేందుకు దాదాపు 30 మందికి టి షర్ట్ లు ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మధు, జి .వెంకటేష్, ఆనంద్, టైలర్ శీను, సీనియర్ క్రీడాకారుడు పిల్లలొగ్, విజయ్ ప్రసాద్ ఇతర క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ బోనాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కేశవరావుపల్లి గ్రామంలో శు క్రవారం మైసమ్మ బోనాలు మాజీ సర్పంచ్ రజిని రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, మాధవులు రవి, రాజు, యాదయ్య, షబ్బీర్, మోసిన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం ఉండాలి

**- ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ**

**- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి**



**నాగర్కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం తప్పకుండా ఉండాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఐక్యరాజ్యసమితి సూచనల మేరకు 1989 సంవత్సరం నుంచి ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటున్నారని, జనాభా పెరుగుదల వలన కలిగే సవాళ్లు, సమస్యల గురించి ప్రజలకు అవగాహన కలగాలని ప్రధాన ఉద్దేశంతో ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీని నిర్వహించుకుంటున్నామని అన్నారు . ఈ సంవత్సరం ఐక్యరాజ్యసమితి ఇచ్చిన నినాదం" శారీరకంగా మరియు మానసికంగా సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం". ప్రసవం మహిళలకు పునర్జన్మ లాంటిది. కావున పురుషులు కుటుంబ నియంత్రణలో ముఖ్యమైన భాగస్వామ్యం తీసుకోవాలి. ఎటువంటి అపోహలకు లోనవ్వకుండా కోత, కుట్టులేని ఎన్. ఎస్. వి. ఆపరేషన్ కు ముందుకు రావాలని ,నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో సుశిక్షితులైన వేసేక్టమీ సర్జన్ అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలను కోరారు. ప్రస్తుతం శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులైన ట్యూబెక్టమీ, వేసేక్టమీ లతో పాటు ప్రత్యామ్నాయ తాత్కాలిక పద్ధతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం వారు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతున్నదని . ఈ తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులను మొదటి బిడ్డ కోసం కనీసం 2 సంవత్సరాల వ్యవధి పాటించడం, మొదటి రెండవ బిడ్డ మధ్య కనీసం 3 సంవత్సరాల వ్యవధి కోసం వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లాలో మాల- ఎన్, ఛాయా నోటి మాత్రలు, కాపర్- టీ, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇచ్చే అంతర ఇంజక్షన్లు, పురుషులకు నిరోద్ లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ లక్ష్మణ్ ,డాక్టర్ కృష్ణమోహన్, జడ్.పి హెచ్ఎస్ హెడ్మాస్టర్ భాస్కర్ రెడ్డి, మంజుల టీచర్, వైద్యాధికారి డాక్టర్ సంతోష్ అభిరాం, ఏ పి ఓ లు సుకుమార్ రెడ్డి, ఆర్ శ్రీనివాసులు, విజయ్ కుమార్, విజయ్, కొట్ర నిరంజన్, ఫసియుద్దిన్, హెల్త్ ఎడ్యుకేటర్ నరసింహ, ఏ ఎస్ ఓ మల్లికార్జున్, రమేష్, సురేష్, జిల్లా ఫార్మసీ అధికారులు సురేష్ కుమార్, కుమార్, ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ నీరజ్, డాక్టర్ రామకృష్ణారెడ్డి,హెల్త్ అసిస్టెంట్ రాజవర్ధన్ రెడ్డి, ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొల్లారం జిల్లా పరిషత్ పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై విద్యార్థుల అవగాహన కలిగి ఉండాలని దేవరకద్ర ఎస్సై బి నాగన్న అన్నారు. శుక్రవారం దేవరకద్ర మండలం.బొల్లారం. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై నాగన్న మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80% సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని, సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని, విద్యార్థుల అవగాహన పెంచుకొని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. అదేవిధంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మహిళలు చిన్నపిల్లలపై నేరాలు ఎక్కువ అయ్యాయన్నారు. వీటి కట్టడికి చట్టాల ద్వారానే కాక మానవుల మనసులో మార్పు రావాలని దేవరకద్ర ఎస్సై బి నాగన్న అన్నారు. అనంతరం తన బాల్యంలో ఉన్నప్పుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్, చందు గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై హర్షం వ్యక్తం చేసిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం హర్షనీయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మకంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికల వైపు అడుగుపెట్టడం ఒక విప్లవాత్మక నిర్ణయం అని జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేదరి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్ అన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ఖరారు చేయాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆ అంశంపై ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన డా. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రిమండలి సమావేశంలో చర్చించి బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని తీర్మానించినది. విద్యా, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో జరిగిన సమావేశాల్లో బిల్లులకు శాసనసభ ఆమోదించి గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి నివేదించిన విషయం తెలిసిందే 2018 చట్టాన్ని సవరించి బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం ఆనందించదగ్గ విషయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ గారు భారత్ జోడో యాత్రలో చేసిన "జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలి" అన్న డిమాండ్ను దేశంలో తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు. బిసి డిక్లరేషన్ సభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన మాట ప్రకారంగా మాట నిలబెట్టుకునేందుకు ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని అమలు పరచేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి .ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారికి అలాగే మంత్రివర్గ వర్గ సభ్యులందరికీ మరియు మా స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ గారికి పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాం అని.కోన రాజశేఖర్ అన్నారు.

## డాక్టర్.శ్రావణ్ కు ఉత్తమ డాక్టర్ అవార్డు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ శ్రావణ్ కుమార్ మండల పరిధిలోని పేద ప్రజలకు,గర్భిణీ స్త్రీల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించినందుకు, ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించినందుకు, వృద్ధులకు,చిన్న పిల్లలకు,రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించినందుకు,సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ,వైద్యవృత్తికి విశేషమైన సేవలను అందించినందుకు,ప్రభుత్వం గుర్తించి.ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పద్మజ చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు.డాక్టర్ శ్రావణ్ కుమార్ కు మండల పరిధిలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ప్రముఖులు,ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.కాగా ఒక్క పాపకే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకున్న మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన మహాలక్ష్మిని అభినందిస్తూ డాక్టర్ పద్మజ రూ.1000 నగదు బహుమతి అందజేశారు.

## రోడ్డును ఏర్పాటు చేయాలని కౌకుంట్ల తహసిల్దార్ కు వినతి పత్రం. అందజేత



**దేవరకద్ర, మేజర్ న్యూస్ :** అమ్మల్ చెరువు కట్ట కింద 30 ఫీట్ల రోడ్డును సర్వే చేయించి, రోడ్డును ఏర్పాటు చేయాలని శుక్రవారం కౌకుంట్ల తహసిల్దార్ సుందర రాజుకు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, రైతులు. కౌకుంట్ల మండలంలో అమ్మల్ చెరువు కట్ట కింద ముచ్చింతల బాట వరకు దాదాపు వెయ్యి ఎకరాల రైతులకు వ్యవసాయ భూములు ఉన్నాయి. రైతులకు చెరువు కట్ట మీద నుండి వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది. ప్రస్తుతం చెరువు కట్ట మీద నుండి ఒక వేకిల్ వెళ్లిన తర్వాత మరో వెహికల్ వెళ్లాల్సి పరిస్థితి ఏర్పడ్డది. కాబట్టి నక్ష బాటను సర్వే చేసి, రైతులకు పొలాలకు వెళ్లడానికి దారిని ఏర్పాటు చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కౌకుంట్ల మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, బుద్దారెడ్డి, నరసింహులు, కన్నా రెడ్డి, రాసాల నరసింహులు, కొండన్న, ప్రభు,మరియు గ్రామ రైతులు.

## భవిత ఫిజియోథెరపీ సెంటర్ ను పరిశీలించిన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి



**పెద్దకొత్తపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భవిత సెంటర్లో నిర్వహించే ఫిజియోథెరపీ కేంద్రాన్ని శుక్రవారం ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. టీచర్లు సమయపాలన పాటించాలని సూచించారు. ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని టీచర్లకు సూచించారు. విద్యార్థులకు అందుతున్న వైద్య సాయం, ప్రభుత్వ పథకాల గురించి తల్లిదండ్రులకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగినప్పుడు మాత్రమే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోగలుగుతామని తెలిపారు. విద్యార్థుల పట్ల ప్రేమతో, ఆప్యాయత చూపించాలని ఆయాకు, స్వీపర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీచర్ గోరంట్ల నిరంజన్, డాక్టర్, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిపై దాడి




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ కార్యదర్శిపై దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని సిద్దోటంలో చోటు చేసుకుంది. ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దోటం గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మహేందర్ రెడ్డి వద్దకు,ఇదే గ్రామానికి చెందిన ఈడిగి రమేష్ గౌడ్ తనకు పాలకేంద్రం నిర్వహణకు అనుమతి కావాలని ఈనెల 10వ, తేదీన వచ్చాడు. పంచాయతీ కార్యదర్శి నీ వినతి పత్రం పరిశీలించిన తర్వాత అనుమతి మంజూరు చేస్తానని చెప్పగా, అందుకు కోపోద్రికుడైన రమేష్ గౌడ్ నానా బూతులు తిడుతూ, ఇప్పుడు సంతకం పెట్టి అనుమతిస్తావా లేదా అంటూ దాడికి దిగాడని, పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు. కాగా సిద్దోటం పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా పి హెచ్ సి రఘుపతిపేట్ సిబ్బంది, క్లస్టర్ వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ ఆఫీస్ సిబ్బంది, సి హెచ్ ఓ శ్రీనివాస్, సబ్ యూనిట్ ఆఫీసర్ పర్వతాలు, రఘుపతిపేట్ డాక్టర్ అట ఉల్లాహ్ ఖాన్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కల్వకుర్తి డాక్టర్ పాండు రంగ, కౌన్సిలర్ లింగయ్య, ఆరోగ్యమిత్ర రాంర్జున్, పి హెచ్ సి సిబ్బంది వెంకటేష్, హెచ్ ఈ ఓ ప్రమోద్ కుమార్, ఎం పి హెచ్ ఎస్ హెల్త్ అసిస్టెంట్ లు మోహన్, చంద్రశేఖర్ గౌడ్, ఎంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం గ్రామానికి చెందిన బల్మూరి ఆంజనేయులు గౌడ్ (45) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని ఎస్ శ్రావణ్ కుమార్ పరామర్శించి మానవతా దృక్పథంతో 2000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్ శీను ఏషమోనిశేఖర్ బొగ్గు కురుమయ్య కొంకలి వెంకటస్వామి హనుమంతు ఉప్పరి భాస్కర్ సల్మాన్ రాములు శేఖర్ శంకరయ్య తదితరులున్నారు.

## ప్రతి ఇంట్లో కంటి వెలుగులు నింపేందుకే ఉచిత వైద్య శిబిరం.

- ఏడు రోజులుగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం.
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఈవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రతి ఇంట్లో కంటి వెలుగులు నింపేందుకే ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ గార్డెన్లో ఐక్యత ఫౌండేషన్, శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ఏడవ రోజు విజయవంతమైంది, నాలుగు రోజులుగా110 మంది కంటి శుక్లాల పేషెంట్లకు వైద్యులు విజయవంతంగా సర్జరీలు పూర్తి చేశారు. గత వారం రోజులనుండి 6000 మంది ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు, 4500 మందికి పైగా నిరుపేదలకు విజయవంతంగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు,2800 మందికి పైగా ఉచిత కంటి అద్దాల ను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించి, కంటి సమస్యలకు తగిన పరిష్కారం అందించేందుకే ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు, కల్వకుర్తి కంటి వైద్య శిబిరానికి వస్తున్న స్పందన కు సంతోషకరమని సుంకిరెడ్డి తెలిపారు, కంటి పరీక్షలకు చివరిరోజు కావడంతో నియోజకవర్గ, పరిసరప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు, చివరి రోజు 1200 మంది శిబిరానికి హాజరయ్యారని 800 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని సుంకిరెడ్డి తెలిపారు, వీరిలో 550 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణీ చేసినట్లు తెలిపారు, కంటి ఆపరేషన్ల ప్రక్రియ సోమవారం వరకు పొడిగించడం జరిగిందని సుంకిరెడ్డి పేర్కొన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేసిన నియోజవర్గ ప్రజలకు సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా, గణేష్, రఘు, యాదయ్య, శ్రీపతి, శేఖర్, రాఘవేందర్, శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదవాలి

- రాబోయే పరీక్షల్లో 580 మార్కులు సాధిస్తే ప్రోత్సాహాలు అందిస్తాం
- జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్ :** విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ సూచించారు శుక్రవారం చిన్న చింతకుంట మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలను పర్యవేక్షిస్తూ గత విద్యా సంవత్సరం 10వ తరగతి ఫలితాలు ,పాఠశాల నిర్వహణ, న్యూట్రి గార్డెన్ తరగతులను పర్యవేక్షణ చేసి పాఠశాల నిర్వహణ బాగుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మురళీకృష్ణ అభినందించారు పదవ తరగతి విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ప్రతి సబ్జెక్టును ఇష్టంగా చదివి అర్థం చేసుకోవాలని బాగా చదివి మంచి మార్కులు సాధించాలని జిల్లా స్థాయిలో జరిగే అన్ని ప్రతిభా పోటీలో పాల్గొనాలని ఒక్కో విజయం మిమ్మల్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని రాబోయే పరీక్షల్లో 580 మార్కులకు పైగా సాధించే విద్యార్థులకు మంచి ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల న్యూట్రి గార్డెన్లో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి పి మురళీకృష్ణ మొక్కలు నాటారు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించి తెలియజేస్తూ మొక్కలు పంపిణీ చేశారు కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజశేఖర్, శ్రీనివాస్, శివకుమార్ ,ఈశ్వరయ్య రాఘవేందర్ పద్మజ జయలక్ష్మి అతియా సి ఆర్ పి విజయ్ సింహ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన కనిమెట్ట కాంగ్రెస్ నాయకులు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి సూచన మేరకు కనిమెట్ట గ్రామానికి చెందిన వివిధ లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంత రమణ ,గ్రామ అధ్యక్షుడు నర్కుల యాదగిరి, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ సాయన్న గౌడ్, నాగేశ్వరరెడ్డి ,మంద కన్నయ్య, మధ్యల వెంకటన్న ,బాబు రెడ్డి, బర్మల్ రాజు, మంద వేణు, బందన్న ,తిరుపతయ్య ,మంద రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని గుండూరు గ్రామానికి చెందిన కృష్ణయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తక్షణసాయంగా 5వేల రూపాయలు నగదు ను అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్ రావు, పోతరపల్లి కృష్ణయ్య, మెంట బీరప్ప, తుప్పల రాములు,మెంట వెంకటయ్య, మెంట మల్లేష్,శ్రీనివాసులు,నాగేంద్రం, మొకురాల పరుషరాములు,బాలస్వామి, జంగయ్య, సాయిలు, నరసింహ తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల, రాజాపూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757